# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 294 పేజీలు: 4 వెల: రూ.4/- శనివారం 20 జూన్ 2026 ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

# మూసీ రివర్‌ఫ్రంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**ధన్యవాదాలు తెలిపిన రేవంత్ రెడ్డి**

**రక్షణ శాఖ భూములు వినియోగించుకునేందుకు కేంద్రం అనుమతి**

**83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగించుకోవడానికి క్లియరెన్స్ ఇచ్చిన కేంద్రం**

**వేగవంతం కానున్న మూసీ ఫేజ్-1 పనులు**

**హైదరాబాద్, జూన్ 19 (నమస్తే ఉదయం)**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టులో ఒక కీలక ముందడుగు పడింది. హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుగా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే రక్షణ శాఖ భూములను వినియోగించుకునేందుకు వీలుగా కేంద్రం పని అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అనుమతుల ప్రకారం... ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని సుమారు రూ. 533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల రక్షణ శాఖ భూమిని గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అభివృద్ధి పనుల కోసం వినియోగించుకోవడానికి కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. లీగల్, డిఫెన్స్ నిబంధనల ప్రకారం ఇరు ప్రభుత్వాల మధ్య జరిగిన సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం ఈ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియకు కేంద్ర రక్షణ శాఖ తుది ఆమోదం తెలిపింది. దీంతో బాపూఘాట్ పరిసరాల్లో ప్రతిపాదిత అంతర్జాతీయ స్థాయి స్మారక చిహ్నాలు, పర్యాటక హంగుల నిర్మాణానికి ఉన్న ప్రధాన లీగల్ అడ్డంకులు తొలగిపోయాయి. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి ..మిగతా 2లో





# వికాసం వైపు విద్యాశాఖ

## తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు

**పాఠశాలల్లోనే దేశ భవిష్యత్**

**నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు**

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి**

**విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత**

**విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ**

**ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్ 19 (నమస్తే ఉదయం):**

దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల ..మిగతా 2లో

## అట్టహాసంగా యంగ్ ఇండియా

# వెల్‌కమ్ కిట్ల పంపిణీ



**విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించిన గవర్నర్**

**వివిధ ప్రాంతాల నుంచి 15వేలమంది విద్యార్థుల హాజరు**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనుల, ప్రారంభోత్సవాలు**

**హైదరాబాద్,జూన్ 19 (నమస్తే ఉదయం):**

ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ, డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రూ.50.73కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల ..మిగతా 2లో

## రాహుల్ జన్మదినం రోజే

# రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ

**కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం**

**కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?**

**రైతులపై విషం కక్కిన సిఎం రేవంత్ రెడ్డి**

**రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం కాను**

**మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు**



**సిద్దిపేట,జూన్ 19 (నమస్తే ఉదయం):**

కేంద్రం కనీస మద్దతు ధర నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వమని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు. పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం ..మిగతా 2లో

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

**మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి**

**కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు**

**మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,జూన్ 19 (నమస్తే ఉదయం):**

రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ..మిగతా 2లో

# మధ్యలోకి వస్తే ఖబడ్దార్..

## మళ్లీ వెంటబడి ఓడిస్తాం:

**మంత్రి శ్రీధర్ బాబుకు కవిత మాస్ వార్నింగ్**

**సింగరేణి బాయిబాట కార్యక్రమంలో పాల్గొన్న కవిత**

**కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసా**

**కార్మికులను కలవకుండా**

**పోలీసులు ఆంక్షలు పెడుతున్నారని మండిపాటు**

2

## గండిపేట భూకబ్జా కేసు

# బ్రహ్మానాయుడికి బెయిల్



**హైదరాబాద్,జూన్ 19 (నమస్తే ఉదయం):**

గండిపేట భూకబ్జా కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడికి బెయిల్ మంజూరు అయ్యింది. ఆయనకు రంగారెడ్డి కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. ప్రతి 15 రోజులకు ఒకసారి నార్సింగ్ ..మిగతా 2లో

# మధ్యలోకి వస్తే ఖబడ్దార్..

**కరీంనగర్ జూన్ 19 (నమస్తే ఉదయం)**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబడ్దార్. గతంలో చేసిన తప్పులకే నిన్ను వెంటబడి ఓడించాం. మళ్లీ అదే పునరావృతమైతే వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం" అంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె మాస్ వార్నింగ్ ఇచ్చారు.

బాయిబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి దిగి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. నల్లబొగ్గు బావుల్లో కార్మికులు పడుతున్న కష్టాలను, ప్రాణసంకట పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక కార్మికుడు తను అనుభవిస్తున్న ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలనానికి లోనై మైన్ లోపలే కంటతడి పెట్టారు. కార్మికులకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసానిచ్చారు.



అనంతరం బొగ్గు గని వద్ద నిర్వహించిన భారీ గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర తెలంగాణకు ఆర్థిక వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే పెద్ద విద్రోహిగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ. 50 వేల కోట్ల బకాయిలు పెట్టడం వల్లే సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికారులకు ప్రొడక్షన్ టార్గెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ... కార్మికులకు కనీస సౌకర్యాలు, ఆధునిక పనిముట్లు కల్పించడంపై లేదని మండిపడ్డారు.

"అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో మెషినరీని అప్‌గ్రేడ్ చేయడం లేదు. మ్యాన్ చైర్ మీద 45 నిమిషాల పాటు ప్రయాణించడం వల్ల కార్మికులు తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతున్నారు. సింగరేణిలో ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. జేఎంఐటీ లో ఉన్న వారికి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ప్రమోషన్లు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారు" అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాను సింగరేణి కార్మికులను కలవకుండా ఉండేందుకు గత నాలుగు రోజులుగా పోలీసులు ఆంక్షలు పెడుతూ అడ్డుకుంటున్నారని కవిత ఆరోపించారు. అసలు సింగరేణి పరిధిలోకి పోలీసులకు అనుమతే లేదని, గేట్ మీటింగ్‌కు వస్తే కార్మికుల జీతాలు కట్ చేస్తామని యాజమాన్యం బెదిరించడం దుర్మార్గమన్నారు. ఒక్క కార్మికుడి జీతం కట్ చేసినా తాను ఇక్కడే గని ముందే ధర్నాకు కూర్చుంటానని హెచ్చరించారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్ఎంఎస్ (ఏమీ) ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# వికాసం వైపు విద్యాశాఖ

**మొదటి పేజీ తరువాయి...**

పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు



కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ. 26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా యంగ్ ఇండియా వెల్‌కమ్ కిట్ల పంపిణీ

**మొదటి పేజీ తరువాయి...**

అభివృద్ధికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అందులో రూ. 36.65కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ. 14.08కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను రేవంత్ ప్రారంభించారు. రూ. 10కోట్లతో రంగారెడ్డి జిల్లా కొందుర్గ్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 10కోట్లతో సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆధునీకీకరణకు కొబ్బరికాయ కొట్టారు. అలాగే రూ. 4కోట్లతో నారాయణపేట్ జిల్లా నర్వలో మినీ స్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ. 4కోట్లతో వనపర్తి జిల్లా ఆత్మకూర్‌లో మల్టీ పర్పస్ స్టేడియం, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్టుల నిర్మాణం, క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 3.50కోట్లతో కామారెడ్డి జిల్లా గాంధారి, రూ. 2.65కోట్లతో మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మినీ స్టేడియాలకు భూమిపూజ చేశారు. రూ. 2.50కోట్లతో నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం ఉట్కూరులో వాలీబాల్, కబడ్డీ కోర్టుల నిర్మాణానికీ కొబ్బరికాయ కొట్టారు సీఎం రేవంత్. రూ. 5.70 కోట్లతో బాలికల కోసం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈఎఈం తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ. 5.70 కోట్లతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో



ఏర్పాటు చేసిన ఈఎఈం తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభించారు. రూ. 35.95 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం అయ్యింది. రూ. 35.94 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ. 44.50 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం చేశారు. రూ. 44.50 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం అయ్యింది. రూ. 58.50 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫుట్ బాల్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ. 49 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ అకాడమీ ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు గురుకుల విద్యార్థులకు 22 రకాల వస్తువులు, హాస్టల్ విద్యార్థులకు 10, డే స్కాలర్లకు 7 రకాల విద్యా సామగ్రితో కిట్లను అందించారు. ఈ కార్యక్రమానికి సుమారు 15వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ చారిత్రాత్మక వేడుకకు రాష్ట్రంలోని ప్రభుత్వ బడులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), ప్రభుత్వ గురుకులాలు, విద్యా వసతి గృహాల నుంచి దాదాపు 15 వేల మంది విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థల రకాన్ని బట్టి వారి అవసరాలకు తగినట్లుగా ఈ కిట్లను ప్రభుత్వం ప్రత్యేకంగా డిజైన్ చేసింది.



# మూసీ రివర్‌ఫ్రంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**మొదటి పేజీ తరువాయి...**

అనుమతులు లభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. "మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సంబంధించి మా ప్రభుత్వం పెట్టుకున్న సుదూర లక్ష్యాలు సాధించడంలో ఇదో చారిత్రాత్మక మైలురాయి. మూసీ పరివాహక ప్రాంతాన్ని కేవలం కాంక్రీట్ కట్టడాలుగా కాకుండా.. పర్యావరణ, సాంస్కృతిక, అద్భుతమైన ప్రజా ఆస్తిగా మార్చడమే మా ప్రభుత్వ ప్రధాన సంకల్పం" అని సీఎం స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చిన క్లియరెన్స్‌తో మూసీ ఫేజ్-1 పనులు మరింత వేగవంతం కానున్నాయి.

## గండిపేట భూకబ్జా కేసు
# బ్రహ్మానాయుడికి బెయిల్

**మొదటి పేజీ తరువాయి...**

పోలీస్ స్టేషన్‌లో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది. రూ. 20 వేల చొప్పున రెండు ష్యూరిటీలు సమర్పించాలని రంగారెడ్డి న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసులో సాక్షులను, విచారణను ప్రభావితం చేసే విధంగా ప్రవర్తించవద్దని షరతుల్లో పేర్కొంది. ఫేక్ జీవో కేసులో ఇప్పటికే ఈవోడబ్ల్యూ పోలీసులు మూడు రోజుల పాటు బొల్లా బ్రహ్మానాయుడిని కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ ముగిసిన తర్వాత ఆయనను జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ బొల్లా బ్రహ్మానాయుడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు ముగిసిన అనంతరం మాజీ ఎమ్మెల్యేకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే, కస్టడీలో మాజీ ఎమ్మెల్యే సరైన సమాధానాలు చెప్పలేదని, ఏ ప్రశ్నలు అడిగా తనకు తెలీదని మాత్రమే చెప్పారని, తాము ఆశించిన స్థాయిలో విచారణకు సహకరించలేదంటూ న్యాయస్థానం దృష్టికి పోలీసులు తీసుకెళ్లారు. కస్టడీ పూర్తి అయినందుకు బెయిల్ పొందేందుకు అర్హుడే అంటూ బొల్లా బ్రహ్మానాయుడు తరఫు న్యాయవాదులు వాదించారు. దీంతో మాజీ ఎమ్మెల్యేకు రంగారెడ్డి జిల్లా కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.

## ఎన్నికల హామీలను
# విస్మరించిన కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి...**

ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షయంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక పిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పరంగా నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

**హైదరాబాద్,జూన్ 19 (నమస్తే ఉదయం):**

హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం÷- పవన్ కళ్యాణ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శు క్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు.

# రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ

**మొదటి పేజీ తరువాయి...**

నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మదినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శించారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ అందుకు భిన్నంగా కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేంద్రం ఎంఎస్పి ప్రకటిస్తుంది తప్ప మక్కలూ, జొన్నలు కొనదా? అని అసహనం వ్యక్తం చేశారు. పప్పు దినుసులు, వేరుశనగ 25 శాతం మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందన్నారు. అంటే మిగతా పంటను రైతులు బయట అమ్ముకోవాలా? అని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. దళారుల దయాదక్షిణ్యంపై రైతులు ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం కొంటుందని.. మిగతా పంటను రైతులు ఏం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలంటున్న రైతులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందా అని అడిగారు. తడి గుడ్డతో రైతుల గొంతును రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోస్తుందన్నారు. రైతులు జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే.. అదీ నెలకు ఒకటి చొప్పున ఇస్తారట అంటూ ఆయన ఆందోళన చెందారు. రైతులంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని మంత్రులను ఆయన ప్రశ్నించారు. యూరియా ఇచ్చే తెలివి కూడా లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. మిర్చి రైతులు ఎకరాకు ఐదారు యూరియా బస్తాలు వాడుతారని.. మరి మీరు రెండే ఇస్తే మిగతాది ఎట్లా అని ప్రశ్నించారు. కేంద్రం 30 శాతం యూరియా ధరలు పెంచిందని వివరించారు. రెండు బస్తాల ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. 45 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయిల రైతు బంధు ఇస్తామన్నారని.. 90 రోజులు అయ్యిందని.. ఇప్పటికీ రైతుల ఖాతాల్లో నగదు మొత్తం పడలేదని విమర్శించారు. ఎకరాకు రూ. 15 వేలు అన్నారని చెప్పారు. 2024-25 వానాకాలం పంటకు ఒక్క రూపాయి ఇవ్వలేదని.. పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 5 పంటలకు రైతులకు రూ. 29,358 కోట్లు బకాయి పడ్డిందని అన్నారు. రైతు బీమా ఆగలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పారని గుర్తు చేశారు. మరి ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు రైతు బీమా ఆగిందా? లేదా చెప్పాలని మంత్రులను ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. దీనిపై చర్చకు ఏ ఊరుకైనా పోదాం వస్తారా అని మంత్రులకు ఆయన సవాల్ విసిరారు. మొత్తం రాష్ట్రంలో 7,600 మందికి బీమా రాలేదని గణాంకాలతో సహా హరీశ్‌రావు వివరించారు. ఎందుకు భీమా రావడం లేదంటే.. ప్రభుత్వం ప్రీమియం కట్టలేదన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం మీరు కేబినెట్‌లో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పంటలు యథావిధిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# తెలంగాణ వ్యవసాయ వర్సిటీకి 19వ ర్యాంకు

**ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య,రిజిస్టర్ డాక్టర్ విద్యాసాగర్ రావులకు సన్మానం**

**రాజేంద్రనగర్,జూన్19(నమస్తే ఉదయం)**

తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ తరపున వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉ పకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య,రిజిస్టర్ డాక్టర్ విద్యాసాగర్ రావులకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 19వ ర్యాంకు ప్రకటించిన సందర్భంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ..వ్యవసాయ విశ్వవిద్యాలయం ర్యాంకింగ్ ను 10 లోపు తీసుకురావడానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం టీచర్స్ అందరూ కూడా కలిసికట్టుగా కృషి చేయాలని వారు కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం.శంకర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.సాయికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఓదెల సంపత్,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.సంతోష్ కుమార్,జాయింట్ సెక్రెటరీ డాక్టర్ మధుకర్ రావు,డాక్టర్ రేవతి,ట్రెజరర్ డాక్టర్ భరత్ భూషణ్ రావు,టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు



# ఘనంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్, జూన్ 18(నమస్తే ఉదయం)**

కాంగ్రెస్ అధినేతరాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మైలార్ దేవుపల్లి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మైలార్దేవ్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, దేశ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు.జన్మదిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్



రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ, మాజీ కార్పొరేటర్ టి ప్రేమ్దాస్ గౌడ్ ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్ ,సుధాకర్ గౌడ్ ,ఎస్ జైపాల్ ,బాషా, శ్రీనివాస్ బొల్లా వెంకటేష్ ,కాశి గారి యాదగిరి, లక్ష్మారెడ్డి, గట్టయ్య ,ఓం ప్రకాష్, సిహెచ్ గోపాల్ ,ఎం శ్రీనివాస్ ,అనంతం గౌడ్ ,మల్లేష్ ,అనిల్ , పూల వెంకటేష్ ముదిరాజ్ ,అజయ్, శివ, శ్రీనివాస్ ,రత్నం రాజు ,జగదీష్ ,జగన్, కృష్ణ, కిరణ్, నరసింహ, రాజు, యేసు, రాము, నరసింహ యాదవ్, రవీందర్ ముదిరాజ్, బండారి యాదగిరి ,శివ మహేష్ ,శ్రీశైలం ,అనిల్, పెంటి సుధాకర్, శరణమ్మ ,లావణ్య, లలిత, పుష్ప ,రాధారెడ్డి , నిర్మల, నీలం సునీత, అశ్విని ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు , అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లేబర్ కార్డుల కోసం మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18 ( నమస్తే ఉదయం)**

భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు లేబర్ కార్డుల నమోదు లేదా పునరుద్ధరణ కోసం మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని జిల్లా లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ తెలిపారు.శుక్రవారం గద్వాల మండలంలోని నది అగ్రహారం గ్రామంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల నమోదు, పునరుద్ధరణ, సంక్షేమ పథకాలు మరియు కార్మికుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, గత 12 నెలల్లో కనీసం 90 రోజులు భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిధిలోని 54 రకాల నిర్మాణ వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులు సభ్యత్వం పొందడానికి అర్హులని వివరించారు.నమోదైన కార్మికులకు ప్రసూతి సహాయం, వివాహ సహాయం, విద్యా సహాయం, ప్రమాద/సహజ మరణ పరిహారం, అంత్యక్రియల ఖర్చులు తదితర సంక్షేమ పథకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.కార్మికులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్,



మొబైల్ నంబర్, ఫోటోలు, ఉపాధి ధ్రువీకరణ పత్రంతో సమీప మీ సేవ కేంద్రంలో రూ.110 సేవా రుసుము చెల్లించి రసీదు తీసుకుని, కలెక్టరేట్ గది నెం.23 లోని జిల్లా లేబర్ కార్యాలయంలో నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు.సహజ మరణం మరియు ప్రమాద మరణానికి సంబంధించిన క్లెయిమ్‌ల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం ట్రైల్ బ్లేజర్ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పగించినట్లు తెలిపారు. ఈ క్లెయిమ్‌లకు సంబంధించిన నామినీలు , అర్హులైన కుటుంబ సభ్యులు అవసరమైన పత్రాలతో జిల్లా లేబర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ట్రైల్ బ్లేజర్ కంపెనీ ప్రతినిధి కార్తీక్ (మొబైల్: 7331119174) ను సంప్రదించి క్లెయిమ్ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని వివరించారు.తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో మోసాలకు పాల్పడుతున్న మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నా నేరుగా జిల్లా లేబర్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామంలోని నిర్మాణ కార్మికులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలలో అంతరాయం

## నేడు రాజేంద్రనగర్, గగన్ పహాడ్, మైలార్దేవ్పల్లి, కిస్మత్పూర్, హిమాయత్ సాగర్, శంషాబాద్, షాపూర్, నార్సింగి లలో

**రాజేంద్రనగర్/బండ్లగూడ/శంషాబాద్, జూన్ 18 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం సబ్ స్టేషన్ పరిధిలో గల బుద్వేల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. సెక్షన్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బుద్వేల్ టీచర్స్ కాలనీ, డేవిడ్ ట్రాన్స్ఫార్మర్, మెథడిస్ట్ చర్చ్, ఇందిరానగర్, యాదవ బస్తి, పరిసర ప్రాంతాలు, సహారా హోమ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదున్నర వరకు ఓల్డ్ జలాల్ బాబా నగర్, న్యూ జలాల్ బాబా నగర్, 24, 9 నంబర్ ప్రాంతాలు, మహమూదాబాద్, హ్యాపీ హోమ్స్ ఫర్ ట్యూనర్, సహారా హోమ్స్, పరిసర ప్రాంతాలు, రాజేంద్రనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జన చైతన్య పేస్ 3, 4, బన్సీలాల్ నగర్, సాకలి బస్తి, వర్మ కాలనీ, శివస్థాయి కాలనీ, భగవత్ గూడా, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉ ంటుందని ఆయన పేర్కొన్నారు

**గగన్ పహాడ్ లో...**


గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు హౌసింగ్ సొసైటీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ్నగర్, లంబాడి బస్తి, పారిశ్రామిక వాడ, అక్షయ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5 గంటల వరకు పారిశ్రామిక ప్రాంతంలలో సరఫరాల్లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హర్షవర్ధన్ తెలిపారు . విద్యుత్ వినియోగదారులు ఏ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**మైలార్దేవ్ పల్లిలో...**

మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమత్ల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. సెక్షన్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు మొగల్ కాలేజ్, అబ్దుల్లా కాలనీ, పటేల్ నగర్, హరిజన్ బస్తి, రహమత్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉ దయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు క్రిస్టల్ టౌ న్, రహమత్ కాలనీ, జహంగీరబాద్, జహంగీరబాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జహంగీరాబాద్, క్రిస్టల్ టౌన్, మిలత్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**కిస్మత్ పూర్‌లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు సెక్షన్ పరిధిలోని బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆరే మైసమ్మ ప్రధాన రహదారి, కాళికా నగర్, ఎన్ఎఫ్సీ కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 1, 5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రీ నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, శిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్, భారత్ నగర్, ధాత్రి ఎంక్లేవ్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనివాసన్ ఎంక్లేవ్, ఓంనగర్, ధాత్రి ఎంక్లేవ్, ఆనంద నగర్, శ్రీనివాసన్ ఎంక్లేవ్, అశోక్ విహార్, సైబర్ శాంతి, పలాసియో విల్లాస్



ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు.ఉదయం 09:30 గంటల నుండి. నుండి 12:00 గంటల వరకు కాళీ మందిర్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన విద్యా నగర్, వీకర్ సెక్షన్ కాలనీ, సుబ్రహ్మణ్య కాలనీ, శివ పురి, శివ సాయి నగర్, బైరాగిగూడ, సంజ్ఞ గాంధీ నగర్, ఇండస్ వ్యాలీ, లిబ్దమ్ విల్లాస్, సంగం, 14:30 గంటల నుండి. సాయంత్రం 5 గంటల వరకు సన్ సిటీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన హిమాగిరి కాలనీ, గంధమ్‌గూడ, శాంతి నగర్ కాలనీ, హైదర్షకోట్ ప్రభుత్వ పాఠశాల, సన్ సిటీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వెస్ట్ ఎండ్ కాలనీ, చంద్రయ్య కాలనీ, హిమాగిరి నగర్ కాలనీ, అమర్ కిరాణా షాప్, వాంటేజ్ కాంప్లెక్స్, భవానీ నగర్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**శంషాబాద్ లో...**

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్రా నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. సెక్షన్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆదర్శనగర్ విద్యుత్ లీడర్ పరిధిలో, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కోత్వాల్ గూడ గ్రామం, ఆర్కే గార్డెన్, చెన్నమ్మ హోటల్, ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డు, కోత్వాలు కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతంలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**షాపూర్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. సెక్షన్ పరిధిలో గల పాల్మాకుల ఏజీయల్ ఫీడర్, పారిశ్రామిక ఫీడర్, శంకరాపురం ఏజీయల్ ఫీడర్, షాపూర్ ఇండస్ట్రియల్ ఫీడర్ లలో గల ప్రాంతాలైన పాల్మాకుల, మదనపల్లి పాత తాండ, పాలమాకుల, మదనపల్లి ఫామ్ హౌస్ లు, పెద్ద షాపూర్, గండిగూడ, ఝాన్సీమియా కూడా, ఆటోనగర్, గ్రాండ్ విల్లా, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పెద్ద తూప్రా లీడర్, షాపూర్ ఏజీయల్ ఫీడర్, ముచ్చింతల ఫీడర్ పరిధిలోని పెద్ద తూప్రా, పెద్ద తూప్రా తాండ, అల్లి కోల్ తాండ, షాపూర్ ఫామ్ హౌస్ లు, మదనపల్లి, గచ్చు భాయ్ తాండ లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**నార్సింగి లో...**

నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం మార్కెట్ యార్డ్ సబ్ స్టేషన్ పరిధిలోని వివేకానంద ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నార్సింగి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు. సెక్షన్ పరిధిలోని ఓసియన్ పార్క్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లెజెండ్ ఫేస్ -2, పావని విల్లాస్, ఎస్సార్ అసోసియేట్, జైన్ ఫోర్స్ సీజన్, విల్లాస్, ఈఐపీఎల్, గోశాల, ఓసియన్ పార్క్, నార్త్ స్టార్ ఆదిత్య కస గ్రాండ్, డి ఎస్ ఆర్ బిల్డర్స్, వంశీ రామ్ బిల్డర్స్, రాజమౌళి షూటింగ్ హౌస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



కారులో మంటలు

# రన్నింగ్ కారులో మంటలు

**దగ్ధమైన కారు ముందు భాగం..**

**బుద్వేల్, జూన్ 19 (నమస్తే ఉదయం) : :**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫార్మ్ చౌరస్తాలో రన్నింగ్ కారులో మంటలు చెలరేగాయి.శుక్రవారం మధ్యాహ్నం డైరీ ఫార్మ్ చౌరస్తా మీదుగా ఆరాంఘర్ వైపు వెళ్తున్నకారు ఇంజన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన కారు డ్రైవర్ వెంటనే కారును నిలిపివేశాడు.దీంతో కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్ తోపాటు మరో వ్యక్తి వెంటనే కారులోంచి దిగిపోయారు.అయితే ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు.కారు ముందు భాగం పూర్తిగా దగ్ధమైంది. కాగా ఈ ఘటనపై సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని వాహన రాకపోకలను నియంత్రి మంటలను ఆర్పేవేశారు . అయితే కారు ఎవరిదనే విషయం తెలియరాలేదు. కారు ప్రమాద విషయమై ఎవరు ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

# గంజాయి విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న వ్యక్తుల అరెస్టు

**బుద్వేల్, జూన్ 19 (నమస్తే ఉదయం) :**

యువకులను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయిస్తున్న వ్యక్తితో పాటు గంజాయి సేవిస్తున్న మరో యువకుడిని మైలార్ దేవ్ పల్లి పోలీసులు అరెస్ట్ చేసారు. ఎస్సై రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో రాంచరణ్ ఆయిల్ మిల్ వద్ద గంజాయి అమ్ముతున్న మహబూబ్ (38) తో పాటు గంజాయి కొనుగోలు చేస్తున్న బుద్వేల్ కు చెందిన దిలీప్ (28) అదుపులోకి తీసుకున్నారు.130 గ్రాముల గంజాయి, 2,800 నగదు, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బుద్వేల్ టీచర్స్ కాలనీలో యువకుడు ఉరివేసుకుని మృతి

**బుద్వేల్, జూన్ 19 (నమస్తే ఉదయం) :**

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ టీచర్స్ కాలనీలో ఓ యువకుడు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. కోరమోని శివకుమార్ (26), జీహెచ్ఎంసీ కార్మికుడు, తన ఇంటి పెంట్ హౌజ్ లో ఉరివేసుకున్న స్థితిలో కనిపించాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడు మద్యం సేవించే అలవాటు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందని, ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు.



కోరమోని శివ కుమార్

# ఎర్రకుంటలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**బుద్వేల్ , జూన్ 19 (నమస్తే ఉదయం)**

ఎర్రకుంటలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మధుబన్ కాలనీకి ఆనుకొని ఉన్న ఎర్రకుంట చెరువులో గుర్తుతెలియని శవం (40) నీళ్లపై తేలి ఆడుతుందన్న స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పరిశీలించారు. శవం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండటాన్ని బట్టి మూడు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి ఒంటిపై మెరూన్ కలర్ షర్టు, క్రీమ్ కలర్ ప్యాంటు ఉన్నాయి. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కిస్మత్‌పూర్‌లో డ్రగ్స్ ముఠా అరెస్ట్..

**ఎండీఎంఏ, గంజాయి స్వాధీనం చేసుకున్న ఎస్టిఎఫ్**

**బుద్వేల్, జూన్ 19 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో స్టేట్ టాస్క్ ఫోర్స్ ( ఎస్ టి ఎఫ్) సిబ్బంది డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఎండీఎంఏ, 730 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్లు ఒక వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గతంలో మూడు నుంచి నాలుగు వరకు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బెంగళూరు, ఒడిశా నుంచి మాదకద్రవ్యాలను తెప్పించి స్థానికంగా విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం నిందితులను తదుపరి చర్యల కోసం గండిపేట్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులకు అప్పగించారు.

# పేద విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన బిజెపి నాయకుడు రాజశేఖర్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూన్ 18(నమస్తే ఉదయం)**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అందుకోసం పేద పిల్లల ను చేర్పించడం జరిగిందని బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సదాల రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పేద కుటుంబాలకు చెందిన చిన్నారులను శివరాంపల్లి జిల్లా పరిషత్, ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులను చేర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రవేశం కల్పించడంలో సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రతి చిన్నారికి విద్య అందించడం మన అందరి సామాజిక బాధ్యత. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో చేపడతామన్నారు.



# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం కావాలి

### ప్రత్యేక టీములు సమన్వయంతో పని చేయాలి

### సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18 (నమస్తే ఉదయం)**



జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో భూసేకరణ ఆలస్యం కావడంపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రెవిన్యూ, సర్వే, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిపి ఏర్పాటు చేసిన ప్రత్యేక టీములు సమన్వయంతో పని చేయాలన్నారు. గట్టు ఎత్తిపోతల



పథకంలో భాగంగా రిజర్వాయర్, సమాంతర కాలువల నిర్మాణానికి ఇంకా అవసరమైన భూసేకరణ వేగవంతం కావాలన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా వివిధ ప్యాకేజీలలో పెండింగ్ లో ఉన్న 541 ఎకరాల్లో గత 15 రోజుల్లో 56 ఎకరాలకు ప్రిలిమినరీ డిక్లరేషన్ ఇచ్చినందున మిగిలిన భూసేకరణ కూడా చేపట్టాలన్నారు. మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను కూడా వేగవంతం చేయాలన్నారు. భూ సేకరణకు సంబంధించి ఎవరైనా రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైతే సంబంధిత గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రాజెక్టుల ఆవశ్యకత, ప్రభుత్వ అవసరాల గురించి వివరించి ఒప్పించాలన్నారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం జిల్లాలో ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించి రివ్యూ నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారులు భూసేకరణ విషయంలో ఎప్పటికప్పుడు పురోగతిని సాధించి నివేదికలు సమర్పించాలన్నారు. అనంతరం ఆయా మండలాల వారీగా వివిధ గ్రామాల పరిధిలో చేపట్టాల్సిన భూసేకరణ పై సంబంధిత మండలాల అధికారులతో క్షుణ్ణంగా మాట్లాడారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఈలు సంజీవ్ ప్రసాద్, శ్రీనివాసులు, ఇతర ఇంజనీర్లు, ఆయా మండలాల తహసిల్దార్ లు, సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ.. షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ సేవా కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, జూన్ 19 (నమస్తే ఉదయం)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, నోట్‌బుక్స్, పుస్తకాలు, ఎడ్యుకేషన్ కిట్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గోల్ల జాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేస్తూ, వారి భవిష్యత్తు నిర్మాణంలో తోడ్పడటమే తమ లక్ష్యమని గోల్ల జాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థుల అభ్యున్నతే మా ప్రధాన లక్ష్యం. వారి విద్యా ప్రయాణంలో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఏవైనా సరే ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం. విద్యకు సంబంధించిన అవసరాల విషయంలో మా సహకారం నిరంతరం కొనసాగుతుంది" అని అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాయకులు ఎం. సాయి కిరణ్, అనూప్ యూనియల్, సాద్విక్ తదితరులు పాల్గొని విద్యార్థులకు విద్యా కిట్లను అందజేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, విద్యా రంగంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోల్ల జాన్‌ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తిని పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంచుతాయని వారు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమంగా నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ముందుకు రావడం విశేషంగా నిలిచింది. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.



## ప్రభుత్వ పాఠశాలలో హరితహారం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18 (నమస్తే ఉదయం)**

ధరూర్ మండలం జాంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రేవతి ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం చిన్నారులకు చెట్ల సంరక్షణ, మొక్కలకు నీరు పోయడం, పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే ప్రకృతి పట్ల బాధ్యత పెంపొందించడమే లక్ష్యమని విద్యార్థులు తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించగలమని విద్యార్థులు పిలుపునిచ్చారు.



## మల్లమ్మకుంట భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18 (నమస్తే ఉదయం)**

తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా రాజోలి మండలంలో నిర్మిస్తున్న మల్లమ్మకుంట భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి ఉపాధి అవకాశాలు కల్పించాలని తనగల గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గద్వాల అర్డిఓ శ్రీనివాస్, ఎస్డీసి క్రిష్ణ కు వినతిపత్రం సమర్పించారు. తరి పొలాలకు రూ. 20లక్షలు, డ్రై పొలాలకు రూ. 16 లక్షలు పరిహారంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని తదితర డిమాండ్లను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని అర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18 (నమస్తే ఉదయం)**

రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా, వారికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడమే లక్ష్యంగా జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం కేటిదొడ్డి మండలంలోని నందిన్నె, కుచినెర్ల గ్రామాలలోని పలు ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా విక్రయ కేంద్రాల్లోని ఎరువులు, విత్తనాల నిల్వలు, విక్రయ రికార్డులు, డీలర్ల లైసెన్సులు మరియు నాణ్యత ప్రమాణాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప మాట్లాడుతూ.. మండలంలోని రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులు, విత్తనాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించే ఉత్పత్తులను మాత్రమే విక్రయించాలి అని, ఎరువులు, విత్తనాలు, మరియు పురుగుమందులను గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే డీలర్ల పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విక్రయ కేంద్రాల్లో రైతులకు తప్పని సరిగా రసీదులు ఇవ్వాలి అని స్టాక్ మరియు విక్రయాల వివరాలను రికార్డుల్లో ఎప్పటికప్పుడు నవీకరించి ఉంచాలి అని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలిని దేశ ప్రజల ఆకాంక్ష

### పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు చంద్రారెడ్డి

**కూకట్ పల్లి, జూన్ 19 (నమస్తే ఉదయం)**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడాలన్నా భారత దేశ ప్రజల ఆకాంక్ష త్వరలో నెరవేర బోతుందని పాపిరెడ్డినగర్ బస్తి అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కార్యాలయంలో కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు జీ. బి. కన్నారావు, వనం ఆంజనేయులు, పద్మ కేశవులు, కె.యాదగిరి ,దాకూరి తిరుపతిరెడ్డి, పందు గౌడ్, లక్ష్మణ్, జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## యూనివర్సిటీ విద్యార్థులను ఉన్నత ఆశయం వైపు నడిపివ్వాలి

### మేర యువభారత్ సభ్యులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, జూన్ 19 (నమస్తే ఉదయం)**

విశ్వవిద్యాలయంలో నూతనంగా నియమితులైన యూనివర్సిటీ రిజిస్టర్ విజయలక్ష్మి, రెక్టార్ దామోదరం లను మేరా యువభారత సభ్యులు కుమార్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో చదువుకునే విద్యార్థులను ఉన్నత ఆశ్రయం వైపు నడిపించేలా కృషి చేయాలన్నారు. జేఎన్టీయూ లో ఆకతాయిలకు తావివ్వకుండా విద్యార్థుల మధ్యన గొడవలు సృష్టిస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొని విశ్వవిద్యాలయం గౌరవాన్ని కాపాడాలని రిజిస్టర్ ను కోరాం అన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తూ మెరుగైన విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, క్రీడలలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తే క్రమశిక్షణగా చదువుకునే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. విద్యార్థులకు సమాజ సేవ పట్ల అవగాహన కల్పించి సేవా గుణాన్ని పెంపొందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ డి స్కాలర్ లు రామకృష్ణ, విక్రాంత్, యువజన నాయకులు సన్నీ, జైరాం, సాయిరాం, నాగరాజు, మనీష్ తదితరులు పాల్గొన్నారు.



## శుభోదయ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

**కూకట్‌పల్లి, జూన్ 19 (నమస్తే ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో ఉన్న పలు డ్రైనేజీ సమస్యలను శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ.సి. చైర్మన్, అరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు స్థానిక మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శుక్రవారం అధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో డ్రైనేజీ లైన్ నిలిచిపోవడం, పొంగిపొర్లడం వంటి సమస్యలపై స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయన తక్షణమే స్పందించారు. ఈ పర్యటనలో జలమండలి మేనేజర్ ప్రకాష్ విలియమ్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, వారి సాంకేతిక సిబ్బందితో కలిసి మాజీ కార్పొరేటర్ కాలనీలోని ప్రతి వీధిని తిరుగుతూ సమస్యలను స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీ లైన్ల పూడికతీత, లీకేజీల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ అధికారులను ఈ సందర్భంగా ఆయన సూచించారు. స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సమస్యలపై స్పందించి స్వయంగా పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18 (నమస్తే ఉదయం)**

కేటిదొడ్డి మండలం కొండాపురం ప్రాథమిక పాఠశాలలను గ్రామ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ పథకాల అమలుపై నేరుగా పరిశీలన చేయాలనే ఉద్దేశంతో పాఠశాలలను సందర్శించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో సమస్యల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించిన సర్పంచ్, మధ్యాహ్న భోజన పథకం అమలును కూడా పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ మెనూను గమనించి, విద్యార్థులకు పోషకాహారం కలిగిన నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య రెండింటికీ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు అనుగుణంగా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గోపాల్, ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

